# గిరిజన తండాలకు రోడ్ల అనుసంధానం

**మంత్రి పొన్నం ప్రభాకర్ కృషికి ఫలితం**

**రూ.24.80 కోట్లతో 13 బీటీ రోడ్లకు అనుమతి**

**సుదీర్ఘకాలం ఎదురుచూసిన రోడ్లకు గ్రీన్ సిగ్నల్ - తండా ప్రజల్లో ఆనందం**



హుస్నాబాద్,జనత న్యూస్:మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని అనుసంధానం కాని గిరిజన ఆవాసాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి గిరిజన సంక్షేమ శాఖ పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయి. జి.ఓ.ఆర్.టి. నెం.276 ప్రకారం "బీటీ రోడ్స్ టు ఎస్టీ హాబిటేషన్స్" గ్రాంట్ కింద మొత్తం రూ.24.80 కోట్ల వ్యయంతో 13 రోడ్ల పనులకు ఆమోదం లభించింది.సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ రోడ్లు మంజూరుకావడంతో గిరిజన తండాల్లో ఆనందం వ్యక్తమైంది. రహదారుల అభివృద్ధికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు గిరిజన వాసులు కృతజ్ఞతలు తెలిపి,హర్షం వ్యక్తం చేశారు.

**హనుమకొండ జిల్లా పరిధిలో**

- భీమదేవరపల్లి మండలం – పిడబ్ల్యూడీ రోడ్ నుండి రాంనగర్ తండా వరకు (1.20 కి.మీ) రూ.120.00 లక్షలు
- భీమదేవరపల్లి మండలంలోని ములకనూరు నుండి నరహరి తండా వరకు (3.50 కి.మీ) రూ.350.00 లక్షలు

**కరీంనగర్ జిల్లా పరిధిలో**

- వి.సైదాపూర్ మండలం – రాయికల్ నుండి రాయికల్ తండా వరకు (3.50 కి.మీ) రూ.350.00 లక్షలు

**సిద్దిపేట జిల్లా పరిధిలోని అక్కన్నపేట మండలంలో**

- కేశనాయక్ తండా – పెద్దమ్మ టెంపుల్ పిడబ్ల్యూడీ రోడ్ గట్ల మల్యాల వయా వడ్డెర కాలనీ వరకు (2.50 కి.మీ) రూ.250.00 లక్షలు
- మల్లారం X రోడ్ నుండి దుబ్బతండా వరకు (2.00 కి.మీ) రూ.200.00 లక్షలు
- రాజతండ నుండి పంచారాయి తండా (దుబ్బతండా జీపీ) వరకు (2.00 కి.మీ) రూ.200.00 లక్షలు
- కపూర్‌నాయక్ తండా – దుధ్యతండ నుండి తిరుమల్ తండా (శ్రీరామ్ తండా) వరకు (1.50 కి.మీ) రూ.150.00 లక్షలు
- తుక్కితండ నుండి పిడబ్ల్యూడీ రోడ్ (కపూర్‌నాయక్ తండా) వయా దేవుల్‌నాయక్ తండా వరకు (1.50 కి.మీ) రూ.150.00 లక్షలు
- ఆర్అండ్‌బీ రోడ్ నుండి ఇప్పల్ తండా వయా దుబ్బతండా (పంతుల్ తండా జీపీ) వరకు (1.60 కి.మీ) రూ.160.00 లక్షలు
- ఆర్అండ్‌బీ రోడ్ శ్రీరామ్ కాలనీ నుండి తెల్లపలుగు తండా (దుబ్బతండా జీపీ) వరకు (1.00 కి.మీ) రూ.100.00 లక్షలు
- ఆర్అండ్‌బీ రోడ్ నణ్యతండ నుండి శ్రీరామ్ తండా వరకు (1.00 కి.మీ) రూ.100.00 లక్షలు
- పన్యనాయక్ తండా నుండి పంతుల్ తండా వరకు (2.50 కి.మీ) రూ.250.00 లక్షలు
- బోరింగ్ తండా నుండి శ్రీరామ్ తండా వరకు (1.00 కి.మీ) రూ.100.00 లక్షలు
- హుస్నాబాద్ నియోజకవర్గంలోని గిరిజన తండాలకు రోడ్డు సదుపాయాలు అందుబాటులోకి రావడం, దశాబ్దాల కళ నెరవేరుతుండడంతో గిరిజన తండావాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తండాల అభివృద్ధికి రహదారులు ఎంతగానో దోహదపడతాయని వారు పేర్కొంటున్నారు.

# వందేళ్ల సిపిఐ పోరాట చరిత్రను ప్రతి గడపకు చేర్చాలి

**సిపిఐ శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరపాలి**

**వాడవాడలా ఎర్రజెండాలు ఎగురవేయాలి**

**సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**




హుస్నాబాద్,జనత న్యూస్ : ప్రజా ఉద్యమాలతో, పోరాటాలతో పుట్టుకొచ్చిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఈ ఏడాది డిసెంబర్ 26తో వందేళ్లు పూర్తి చేసుకోనున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి%-%సింగిరెడ్డి అమరుల భవన్‌లో గురువారం జరిగిన సిపిఐ నియోజకవర్గ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి హన్మకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి కర్రె భిక్షపతి అధ్యక్షత వహించారు.వెంకటరెడ్డి మాట్లాడుతూ... 1925 డిసెంబర్ 26న సిపిఐ ఆవిర్భవించిందని... రాబోయే డిసెంబర్ 26తో వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా గ్రామాలు, వాడల వారీగా ఎర్రజెండాలు ఎగురవేస్తూ, పార్టీ పోరాట చరిత్రను ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలు, పోరాటాలు, అమరవీరుల త్యాగాలతో నిర్మితమైన సిపిఐ యొక్క మహోజ్వల చరిత్రను నేటి తరానికి చేరవేయడం పార్టీ బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన అన్ని శాఖల్లో ఎర్రజెండాలు ఎగురవేస్తూ ర్యాలీలు, సభలు, సెమినార్లు, జనసేవాదళ్ క్యాంపులు నిర్వహించాలని, రాష్ట్ర పార్టీ తరఫున నిర్వహించే జాతలను విజయవంతం చేయాలని సూచించారు.సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ...దేశంలో మతోన్మాదాన్ని పెంచేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ పరిస్థితుల్లో సిపిఐ శతజయంతి సందర్భంగా మావోయిస్టు పార్టీతో సహా ఎర్రజెండా పార్టీలు ఐక్యంగా దేశాన్ని మతోన్మాదరహిత లౌకిక భారతంగా మలచే దిశగా కృషి చేయాలని అన్నారు.సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళవేని శంకర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, సిద్ధిపేట జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్, రాష్ట్ర సమితి సభ్యులు కనుకుట్ల శంకర్, ఆదరి శ్రీనివాస్, హుస్నాబాద్ నాయకులు జాగిర్ సత్యనారాయణ, నాగెల్లి లక్ష్మారెడ్డి, వెల్పుల శ్రీనివాస్, బత్తుల బాబు, లంకదాసరి కళ్యాణ్, ఆదరి రమేష్, ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, గూడెం లక్ష్మి, చాడ శ్రీదర్ రెడ్డి, మంచాల రమాదేవి, గూడ పద్మ, తెరాల సత్యనారాయణ, అందే స్వామి, బుడిద సదాశివ, అయిలేని సంజీవరెడ్డి, జనగాం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాలువ పనులు పూర్తి చేయాలి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి చాడ లేఖ**

హుస్నాబాద్, జనత న్యూస్: ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా తెగిపోయిన వరద కాలువలను తక్షణం మరమ్మతు చేయడంతోపాటు, చిగురుమామిడి మండలం నుండి భీమదేవరపల్లి మండలం వరకు ప్యాకేజీ 3లో పెండింగ్‌లో ఉన్న కాలువ పనులను పూర్తి చేయాలని సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ ప్రభావంతో వరద కాలువలు దెబ్బతిని రైతులు తీవ్ర నష్టాలు చవిచూశారని లేకలో చాడ తెలిపారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు వరద కాలువ ద్వారా సాగునీరు అందించే ప్యాకేజీ 3 పనులు నిధుల కొరత కారణంగా నిలిచిపోయాయని, భూ సేకరణ కోసం రూ.67 కోట్ల రూపాయలు అవసరమని గుర్తుచేశారు.ఇందుర్తి కెనాల్ నుండి భీమదేవరపల్లి మండలంలోని గ్రామాల వరకు సాగిన కాలువ పనుల్లో సూపర్‌స్ట్రక్చర్లు, బ్రిడ్జీలు, కల్వర్టులు వరదల వల్ల దెబ్బతిన్నాయని, వాటి పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. రైతులు వేసిన పంటలు వరదలతో కొట్టుకుపోయి, ఇసుకమేటలు ఏర్పడడంతో తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు.కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, భూ సేకరణకు మొత్తం రూ.67 కోట్లు విడుదల చేయాలని, మిగిలిన రూ.42 కోట్లకు టెండర్లు పిలవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని చాడ వెంకటరెడ్డి లేఖలో కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా కార్తీకమాస దీపోత్సవం




హుస్నాబాద్, జనత న్యూస్:హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నాడు కార్తీకమాస దీపోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కళాశాల ప్రాంగణాన్ని దీపాలతో, రంగవల్లులతో అలంకరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ... భారతీయ సంస్కృతిలో ప్రజలు ప్రకృతితో అనుబంధాన్ని ఉత్సవాల రూపంలో జరుపుకుంటారని తెలిపారు. కార్తీకమాసంలో చల్లని నీటితో స్నానం చేయడం, శాఖాహార భోజనం చేయడం, పోషక విలువలతో కూడిన ఉసిరికాయను సేవించడం వంటి ఆచారాలు ఆరోగ్య పరంగా ఎంతో మేలని పేర్కొన్నారు. చలికాలంలో వచ్చే రోగాల నివారణకు ఉసిరికాయ తినడం సహాయకరమని వివరించారు.కార్యక్రమంలో విద్యార్థులు ఉసిరి మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన తీపి పదార్థాలు, పులిహోరను అందరూ కలిసి భుజించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అనిల్‌కుమార్, నైనాదేవి, బాలరాజు, చంద్రమౌళి, సుధా మాధురి, రాజలక్ష్మి, లక్ష్మి, సబీ ఫాతిమా, కుమారస్వామి, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ రోడ్లు గుంతలమయం

**వెంటనే మరమ్మతులు చేపట్టండి**

**బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి**





హుస్నాబాద్, జనత న్యూస్:ఇటీవల హుస్నాబాద్ పట్టణంలో కురిసిన భారీ వర్షాల కారణంగా హుస్నాబాద్ పట్టణం నుంచి కరీంనగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతింది. రోడ్డంతా గుంతలమయమై వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి గురువారం స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు జరిగే కరీంనగర్ రహదారిపై భారీ వర్షాల కారణంగా గుంతలు ఏర్పడినా, వాటిని మరమ్మతు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గుంతలతో ప్రమాదకరంగా మారిన రోడ్డును వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత నియోజకవర్గ అభివృద్ధిపై నిర్లక్ష్యం చూపుతున్నారని ఆయన విమర్శించారు. ఇకనైనా మంత్రి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని మల్లికార్జున రెడ్డి హితవు పలికారు.

# హుస్నాబాద్ నియోజకవర్గ సిపిఐ కన్వీనర్‌గా జాగీర్ సత్యనారాయణ



హుస్నాబాద్, జనత న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి సమావేశం గురువారం అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అధ్యక్షత వహించారు.సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళావేని శంకర్ హాజరయ్యారు. సమావేశం అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కనుకుంట్ల శంకర్ హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా, జాగీర్ సత్యనారాయణ కన్వీనర్‌గా, అందే స్వామి, ఆదిరి శ్రీనివాస్ కో కన్వీనర్‌లుగా, గడిపె మల్లేశ్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. అదనంగా 43 మంది కౌన్సిల్ సభ్యులుగా ఎంపికయ్యారు.నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ... నియోజకవర్గంలో సిపిఐ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలను మరింత బలపరుస్తామని తెలిపారు.

# హుస్నాబాద్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో అవకాశం





హుస్నాబాద్,జనత న్యూస్: నారాయణపేట జిల్లా కోసిగి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 7 నుండి 9 వరకు నిర్వహించనున్న 69వ పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్రస్థాయి హ్యాండ్ వాల్ బాల్ పోటీలకు హుస్నాబాద్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు గౌరవేణి రిశ్వంత్ (10వ తరగతి), ఎండి సానియా (10వ తరగతి) ఎంపికయ్యారు.సెప్టెంబర్ 16న సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన వీరిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు పీఈటీ ఆర్. శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. వాసుదేవా రెడ్డి విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడెం లింగమూర్తి, ఎంఈఓ బండారి మనీలా, పాఠశాల ఉపాధ్యాయ బృందం, కబడ్డీ కోచ్ కృష్ణ విద్యార్థులను అభినందించారు.

